# సంధులు

101. సంధి అంటే?

జ. కూడిక, చేరిక

102. 'ధా' అనే ధాతువుకు 'సమ్' అనే ఉపసర్గ చేరినప్పుడు ఏర్పడే పదం?

జ. సంధి

103. రెండు పదాలు కలిసేటప్పుడు ఆ రెండు పదాల మధ్య జరిగే మార్పు ?

జ. సంధి

104. సంధిలోని రెండు పదాల్లో మొదటి పదం?

జ. పూర్వపదం

105. సంధిలోని రెండు పదాల్లో రెండో పదం ?

జ. పరపదం, ఉత్తర పదం

106. పూర్వపరస్వరములకు పరస్వరము ఏకాదేశమవడాన్ని ఏమంటారు?

జ. సంధి

107. రెండు అక్షరములను తొలగించి వాటి స్థానంలో ఒకే అక్షరం వస్తే అది?

జ. ఏకాదేశం

108. ఉచ్ఛారణలో ఓ వర్ణానికి, మరో వర్ణానికి మధ్య అర్ధమాత్ర కంటే తక్కువ వ్యవధి ఉండటమే?

జ. సంహిత

109. ఓ అక్షరాన్ని తొలగించి దాని స్థానంలో మరోఅక్షరం రావడాన్ని ఏమంటారు?

జ. ఆదేశం

110. చాపంబుసూపి, బాలింతరాలు, రాజునాజ్ఞ, కరకుటమ్మ లో ఆదేశమునకు సంబంధించిన పదం?

జ. చాపంబుసూపి

111. మిత్రునిలా ఓ అక్షరము అదనంగా వచ్చి చేరితే అది?

జ. ఆగమం

112. కొమరాలు, విధాతృనానతి, నీదుబిడ్డలు లో ఆగమమునకు ఉదాహరణ ?

జ. పైవన్నీ

113. విధించిన సంధి కార్యం తప్పనిసరిగా జరగడాన్ని ఏమంటారు?

జ. నిత్యం

114. సంధి కార్యం జరగకుండా ఉండటాన్ని ఏమంటారు?

జ. నిషేధం

115. మీ+ఇల్లు, రాముడు+అతడు, పేద+ఆలు, చిగురు+ఆకు లో సంధి జరగని రూపం?

జ. మీ+ఇల్లు

116. విధించిన సంధి కార్యం ఓ సారి జరిగి, మరోసారి జరగకుండా ఉంటే అది?

జ. వికల్పం, విభాష, వైకల్పికం

117. విధించిన సంధి కార్యానికి బదులు వేరొక విధంగా సంధి జరగడాన్ని ఏమంటారు?

జ. అన్యవిధం

118. ఒకానొక, మాయమ్మ, వనితయామె, మాటాడు లో అన్యవిధమునకు ఉదాహరణ?

జ. ఒకానొక

119. నిత్య, నిషేధ, వికల్ప, అన్యవిధములను కలిపి ఏమంటారు?

జ. బహుళము

120. ద్విరుక్త పరరూపమును ఏమంటారు?

జ. ఆమ్రేడితం

121. ఒకే పదాన్ని రెండు సార్లు చెప్పడాన్ని ఏమంటారు?

జ. ద్విరుక్తం

122. ఓ హల్లు కింద సమానం కాని వేరొక హల్లు వచ్చి చేరితే అది?

జ. సంయుక్తాక్షరం

123. ద్య, కృ, న్న లో సంయుక్తాక్షరం?

జ. ద్య

124. ఓ హల్లు కింద అదే హల్లు ఒత్తుగా వచ్చి చేరితే అది?

జ. ద్విత్వము

125. మ్మ, య్య, క్క లో ద్విత్వాక్షరం?

జ. పైవన్నీ

126. రెండు కన్నా ఎక్కువ హల్లులు ఒక అచ్చుతో కలిస్తే అది ఏ అక్షరం?

జ. సంశ్లేషాక్షరం

127. స్త్రీ, త్ర్య, త్న్న లో సంశ్లేషాక్షరం?

జ. పైవన్నీ

128. సంస్కృతంలో తు, చ అనేవి?

జ. అవ్యయాలు

129. అ, ఇ, ఉ, ఋ లకు ఏవి పరమైతే వాని దీర్ఘం ఏకాదేశమవుతుంది?

జ. సవర్ణాచ్చులు లేదా అవే అచ్చులు

130. భానూదయం, కవీంద్ర, అనేకానేక లో సవర్ణదీర్ఘ సంధికి ఉదాహరణ?

జ. పైవన్నీ

131. 'పితౄణము' ను విడదీస్తే?

జ. పితృ+ఋణము

132. గుణములు ఏవి?

జ. ఏ, ఓ, అర్

133. అకారానికి ఏవి పరమైనప్పుడు క్రమంగా 'ఏ, ఓ, అర్'లు వస్తాయి?

జ. ఇ, ఉ, ఋ లు

134. ఇతరేతర, సూర్యోదయం, మహర్షి ల్లో గుణసంధికి ఉదాహరణ?

జ. పైవన్నీ

135. 'గ్రీష్మ+ఋతువు' ను కలిపి రాస్తే?

జ. గ్రీష్మర్తువు

136. అకారమునకు ఏ, ఐలు పరమైతే ఏకాదేశంగా వచ్చేది?

జ. ఐ

137. అకారమును ఋ, ౠ లు పరమైనప్పుడు ఏకాదేశంగా వచ్చేది?

జ. ఆర్

138. అక్షౌహిణీ పదాన్ని విడదీస్తే?

జ. అక్ష+ఊహిణీ

139. ఋణార్ణం ను విడదీస్తే?

జ. ఋణ+ఋణం

140. వృద్ధి సంధికి ఉదాహరణలు?

జ. ప్ర+ఊఢః, స్వ+ఈరః, దశ+ఋణం

141. ఐ, ఔ, ఆర్ లను ఏమంటారు?

జ. వృద్ధులు

142. ఇ, ఉ, ఋలకు ఏవి పరమైతే య,వ,ర లు వస్తాయి?

జ. అసవర్ణాచ్చులు

143. యణ్ణులు అని వేటినంటారు?

జ. య, వ, ర లను

144. ఏకాదేశ సంధి కానిది?

జ. యణాదేశ సంధి

145. యాణాదేశ సంధికి ఉదాహరణలు?

జ. అత్యంత, అణ్వస్త్రం, పిత్రంశ

146. 'పిత్రాజ్ఞ' పదాన్ని విడదీస్తే?

జ. పితృ+ఆజ్ఞ

147. క, చ, ట, త, ప లకు ఏవి పరమైతే అనునాసికాలు వస్తాయి?

జ. న, మ లు

148. అనునాసిక సంధికి ఉదాహరణలు?

జ. హతాన్మరణం, వాఙ్మయము, జగన్మాత

149. 'మరున్నగము'ను విడదీస్తే?

జ. మరుత్+నగము

150. అనునాసిక సంధిలో సంధి జరిగేటప్పుడు పరుషాలుకు బదులు వచ్చేవి?

జ. సరళాలు

151. కచటతపలకు అచ్చులుగాని, వర్గతృతీయ, చతుర్థాక్షరముగాని, హ, య, వ, ర లుగానిపరమైతే ఆదేశంగా వచ్చేవి ?

జ. గ, జ, డ, ద, బ

152. వాగ్దానం, అజంతము, తద్ధనాధికులు, మనోవేగం ఈ పదాల్లో జస్త్వ సంధికి ఉదాహరణ కానిది ?

జ. మనోవేగం

153. 'సుహృద్విపత్తి' ని విడదీస్తే?

జ. సుహృత్+విపత్తి

154. సకార 'త'వర్గాలకు 'శ'కార 'చ'వర్గాలు పరమైనప్పుడు 'స'కార 'త'వర్గాలకు బదులుగా వచ్చేవి ?

జ. 'శ' కార 'చ' వర్గములు

155. 'సచ్చరిత్ర' పదం ఏ సంధికి ఉదాహరణ?

జ. శ్చుత్వ సంధి

156. మజ్జనకుడు, జగజ్జేత, సచ్ఛాత్రులు, సదుద్దేశ్యం లో శ్చుత్వ సంధికి ఉదాహరణ కానిది?

జ. సదుద్దేశ్యం

157. 'అయోమయం' ను విడదీస్తే?

జ. అయః+మయం

158. విసర్గకు ముందు అకారేతర అచ్చు ఉన్నప్పుడు విసర్గకు బదులుగా వచ్చేది?

జ. 'రేఫం'గా

159. 'చతుర్ముఖుడు'ను విడదీస్తే?

జ. చతు+ముఖుడు

160. అహస్, స్వస్, అంతస్, ప్రాతస్, పునస్ శబ్దాల సుకారానికి 'రేఫం' వస్తుంది. దీనికి ఉదాహరణలు?

జ. అహర్నిశము, అంతర్జాతీయం, పునరుద్ధరణ

161. ఏ పదాల్లోని 'స'కారం 'ష' కారంగా మారుతుంది?

జ. ఇస్, ఉస్

162. 'చతుష్షష్ఠి' ని విడదీస్తే?

జ. చతుస్+షష్ఠి

163. 'విద్యుల్లత' పదం ఏ సంధికి ఉదాహరణ?

జ. పరసవర్ణ సంధి

164. ఉత్వ సంధి, అత్వ సంధి, ఇత్వ సంధి, యడాగమ సంధిలో నిత్య సంధిత?

జ. ఉత్వ సంధి

165. విసర్గకు 'కఖపఫ' లు పరమైతే విసర్గ ఎలా మారుతుంది?

జ. ఏ మార్పు ఉండదు

166. 'ప్రాతః+కాలము'ను కలిపి రాస్తే?

జ. ప్రాతఃకాలము

167. 'ఉత్తు' అనగా?

జ. హ్రస్వమైన ఉకారం

168. దిక్కది, నోరాచి, ఆటాడు, రాముడతడులో ఉత్వసంధికి ఉదాహరణ కాని పదం?

జ. ఆటాడు

169. సంధిలేని చోట స్వరంబు కంటెంబరంబయిన స్వరంబునకు 'య'కారం ఎలావస్తుంది?

జ. ఆగమంగా

170. అత్తునకు సంధి ఎలా జరుగుతుంది?

జ. బహుళంగా

171. వ్యాకరణ కార్యం తప్పనిసరిగా జరగడాన్ని ఏమంటారు?

జ. ప్రవృత్తి

172. 'మేన+అల్లుడు' కలిపి రాస్తే?

జ. మేనల్లుడు, మేనయల్లుడు

173. బహుళ గ్రహణం వల్ల ఏ శబ్దాలకు సంధి లేదు?

జ. స్త్రీ వాచకాలకు, తత్సమాలకు, సంబోధనాంతాలకు

174. ముచ్చటాడు, ఆటాడు, పుట్టినిల్లు, రాజునాజ్ఞ లో అత్వ సంధికి ఉదాహరణ కానిది ?

జ. రాజునాజ్ఞ

175. వేటిమీద ఇత్తునకు సంధి వైకల్పికంగా జరుగుతుంది?

జ. ఏమ్యాదులు, క్రియాపదాలు

176. క్వార్థంబైన ఇత్తునకు సంధి ఎలా జరుగుతుంది?

జ. సంధి జరగదు

177. అచ్చుకు ఆమ్రేడితంబు పరంబగునపుడు సంధి ఎలా జరుగుతుంది?

జ. తరచుగా

178. 'ఏగి + ఏగి' అనే పదాలను కలిపి రాస్తే?

జ. ఏగియేగి

179. ఆమ్రేడిత సంధికి ఉదాహరణ ?

జ. అప్పుడప్పుడు

180. ఆమ్రేడితంబు పరంబగునప్పుడు కడాదులతొలి అచ్చుమీద వర్ణాలకు బదులుగా వచ్చేవి ?

జ. ట్ట

181. 'విచ్చలవిడి'ని విడదీస్తే?

జ. విడి+విడి

182. ఏమ్యాది పదాలకు సంబంధించినవి?

జ. అవి, ఇవి, ఏమి

183. ద్రుతప్రకృతికము మీది పురుషములకు బదులుగా వచ్చేవి ?

జ. సరళములు

184. 'దిక్కులcబర్వగా పదమును విడదీస్తే?

జ. దిక్కులన్ + పర్వగా

185. ఆదేశ సరళములకు ముందున్న ద్రుతమునకు విభాషగా వచ్చేవి?

జ. ఖండబిందువు, పూర్ణబిందువు, సంశ్లేషము

186. మొదటిపదము చివరి హల్లు రెండో పదం మొదటి హల్లుతో కలవడాన్ని ఏమంటారు?

జ. సంశ్లేషం

187. సరళాదేశ సంధికి ఉదాహరణలు?

జ. మనలంగొనిపోడు, కౌశికుcజూచి, ఆడంజని

188. మాట్లాడే భాషలో అధికంగా రాని సంధి ?

జ. సరళాదేశ సంధి

189. ప్రథమ మీది పరుషములకు బదులుగా బహుళంగా వచ్చేవి ?

జ. గసడదవలు

190. ద్వంద్వ సమాసంలో వచ్చే పదాల మీద పరుషాలకు బదులుగా వచ్చేవి?

జ. గసడదవలు

191. చిచ్చువోలె అనే పదాన్ని విడదీయగా?

జ. చిచ్చు+పోలె

192. గసడదవాదేశ సంధికి ఉదాహరణలు?

జ. చాపంబుసూపి, ఊరువల్లెలు, కావలిగాయక

193. ఆధునిక భాషలో లేని సంధి ?

జ. సరళాదేశ

194. ప్రాచీన కావ్యభాషను అర్థంచేసుకోవడానికి ఉపయోగపడే సంధి ?

జ. గసడదవాదేశ సంధి, ద్రుతప్రకృతిక సంధి

195. కడాదులలో లేని సంధి పదం?

జ. చెదురు+ చెదురు

196. కుఱు,చిఱు,కడు,నడు,నిడు శబ్దముల్లోని ఱ,డలకు అచ్చు పరమైతే ఱ,డలకు బదులుగా వచ్చేది ?

జ. ట్ట్

197. చిట్టెలుక అనే పదమును విడదీయగా?

జ. చిఱు+ఎలుక

198. నట్టిల్లు, నిట్టూర్పు అనే పదాలు ఏ సంధికి ఉదాహరణ?

జ. ద్విరుక్తటకారాదేశ

199. తెలుగుమీది సాంస్కృతిక పరుషములకు బదులుగా రానివి?

జ. గసడదవలు

200. కర్మధారయమున 'ము' వర్ణమునకు బదులుగా వచ్చేవి ?

జ. పుంపులు

201. పుంప్వాదేశ సంధికి ఉదాహరణ?

జ. కాగితపు గుండెలు, ఆదాయపు పన్ను, గంధపు చెక్క

202. బంగారపుటక్షరాలు అనే పదమును విడదీయగా?

జ. బంగారము+అక్షరాలు

203. కర్మధారయంబున  ఉత్తునకు అచ్చు పరంబగునపుడు ఆగమంగా వచ్చేది?

జ. టుగాగమం

204. టుగాగమ సంధికి ఉదాహరణ ?

జ. కరకుటమ్ము

205. కర్మధారయలో ఏ శబ్దములకు అచ్చు పరంబగునప్పుడు 'టు'గాగమము విభాషగా వస్తుంది?

జ. పేర్వాదులు

206. చిగురు+ఆకు అనే పదములను సంధిచేసి కలిపి రాయగా?

జ. చిగురాకు, చిగురుటాకు

207. కర్మధారయమున ఏశబ్దములకు ఆలు శబ్దము పరమగునప్పుడు రుగాగమం వస్తుంది?

జ. పేదాదులు

208. రుగాగమసంధికి ఉదాహరణకానిది ?

జ. వెల+ఆలు

209. కర్మధారయమునందు తత్సమంబులకు ఆలు శబ్దము పరమగునప్పుడు జరిగే మార్పు?

జ. అత్వమునకు బదులు ఉత్వం రావడం, రుగాగమం

210. గుణవంతురాలు అనే పదాన్ని విడదీయగా?

జ. గుణవంత+ఆలు

211. రుగాగమ సంధికి ఉదాహరణ?

జ. ధీరురాలు, ప్రియురాలు, నిర్వాహకురాలు

212. ఏ పదాలకు ఉత్తరపదం పరమగునప్పుడు దుగాగమం వస్తుంది?

జ. నీ, నా, తన

213. ఏ సమాసములో ఉ కార, ఋ కారములకు అచ్చు పరమగునప్పుడు నుగాగమం వస్తుంది?

జ. షష్ఠీ తత్పురుష

214. విధాతృనానతి అనే పదమును విడదీయగా?

జ. విధాతృ+ఆనతి

215. ఉదంత తద్ధర్మార్థక విశేషణమునకు అచ్చు పరమగునప్పుడు ఆగమంగా వచ్చేది?

జ. నుగాగమం

216. చేయునతడు అను పదమునకు విసంధి రూపం?

జ. చేయు+అతడు

217. ఉదంత తద్ధర్మార్థకమునకు ఉదాహరణలు?

జ. ఉండు, చేయు, పల్కు

218. ఆ, ఈ, ఏ అనే సర్వనామములను ఏమంటారు?

జ. త్రికములు

219. త్రికంబుమీది అసంయుక్త హల్లునకు ద్విత్వము ఎలా వస్తుంది?

జ. బహుళంగా

220. ఇమ్మహాత్ముడు అనే పదాన్ని విడదీయగా?

జ. ఈ + మహాత్ముడు, ఇమ్మహా + ఆత్ముడు, ఈ + మహా + ఆత్ముడు

221. ఏమి పరమగునప్పుడు ము వర్ణమునకు లోప పూర్ణబిందువులు వస్తాయి?

జ. పడ్వాదులు

222. సమాసమునందు ఏ పదాల తొలి అచ్చుమీది వర్ణాలకు లోపం వస్తుంది?

జ. ప్రాతాదులు

223. ప్రాతాది సంధిలో లుప్తశేషమునకు పరుషములు పరమైతే ఏమి వస్తుంది?

జ. నుగాగమం

224. ప్రాతాది సంధికి ఉదాహరణ?

జ. లేనగవు, చేంతాడు, ముంగురులు

225. నెన్నడుము అనే పదమునకు విసంధి రూపం?

జ. నెఱ+ నడుము

226. కింది పురాణాలు, కాగితాలు అనే పదాలు ఏ సంధికి ఉదాహరణ?

జ. లు,ల, న,ల సంధి

227. క్రొత్త+పసిడి ను కలిపి రాయగా?

జ. క్రొంబసిడి

228. ఉదంత 'స్త్రీ' సమంబులకును, 'పుంపు'లకును, అదంతగుణ వాచకంబులకును ఏమి పరమగునప్పుడు నుగాగమం వస్తుంది?

జ. తనంబు

229. ప్రథమావిభక్తి ఏకవచనము నందగుడు,ము,వు,లు అనే ప్రత్యయములు చివరలేని శబ్దములు?

జ. స్త్రీసమము

230. ఆగమసంధికి ఉదాహరణలు?

జ. యడాగమ సంధి, రుగాగమ, నుగాగమ సంధులు